


సేకరణ-సంపాదకత్వం: కాత్యాయనీ విద్మహే

తెలుగు ఆధునిక సాహిత్యప్రపంచంలో బుచ్చిబాబుగా పసిద్ధులైన శివారాజువెంకట సుబ్బారావు కథా రచయిత, నవలాకర్త, నాటక, నాటికా రచయిత, వ్యాసకర్త, సాహిత్య వివేచనా తత్పరుడు, ఆత్మ కథారచయిత, కవి, చిత్రకారుడు. 1946లో వెలువడిన ఆయన 'చివరకు మిగిలేది' నవలకు తెలుగు నవలా చరిత్రలో ఒక విశిష్టస్థానముంది. ఆయన 60 కథల వరకూ వ్రాశారు. ఆద్యంతాలు - మధ్య రాధ, ఉత్తమ ఇల్లాలు, ఒకే నిద్ర - ఎన్ని కలలు వంటి నాటకాలనూ, శిష్యరక్షిత, ఒమర్ ఖయ్యాం, రాయల కరుణకృత్యం లాంటి నాటికలనూ రాశారు. షేక్ స్పియర్ సాహితీ పరామర్శ చేశారు. ' నా అంతరంగ కథనం' అనే బాల్యజీవితానికి సంబంధించిన ఆత్మకథనూ, 'నన్ను మార్చిన పుస్తకం' అనే తన వ్యక్తిత్వాన్ని ప్రభావితం చేసిన పుస్తక ప్రభావక శక్తి పరిచయాన్నీ రాశారు. బుచ్చిబాబు రచనల్లో ఆయన బహుముఖ సృజనాత్మక సాహిత్య వ్యక్తిత్వాన్ని వెల్లడించేవి ఆయన రాసిన కథలు. కథారచనలో సమకాలిక కథారచయితల కంటే భిన్నంగా తనదైన ధోరణినీ, శైలినీ, కథా శిల్పాన్నీ ఏర్పరచుకున్న రచయిత బుచ్చిబాబు. - ***కేతు విశ్వనాథరెడ్డి (దీపధారులు పుస్తకంలో)***

## బుచ్చిబాబు డైరీలు - సమయం, సందర్భం

**సాంఘిక, ఆర్థిక,** రాజకీయ, వైజ్ఞానిక సాహిత్య కళారంగాలలో చేసిన విశేషకృషివల్ల ప్రసిద్ధికి వచ్చిన వ్యక్తుల జీవితాలను పునర్నిర్మించి తరువాతి తరాలవాళ్ళకందించటానికి ఆయా వ్యక్తులు వ్రాసుకున్న డైరీలను - ఉత్తరాలను మించిన అధికారిక ఆధారాలు వేరేవీలేవు. ముఖ్యంగా సాహిత్య రంగంలో రచయితల వాఙ్మయ జీవిత సూచికలను సిద్ధం చేయటంలో భాగంగా వారి వాఙ్మయ జీవిత విశిష్టతలను వ్యక్తం చేసే డైరీలను - ఉత్తరాలను ప్రచురించటం ప్రయోజనకారిగా వుంటుంది.

డైరీ - దినచర్య రచన. వ్యక్తుల నిత్యజీవిత విషయాలను, కుటుంబ సంబంధాలను, స్నేహ సంబంధాలను, వృత్తిపర విషయాలను మాత్రమే కాక వాళ్ళ అభిరుచులను, అభిప్రాయాలను, కాంక్షలను, ఆంతర్యాలను, అలవాట్లను, ప్రవర్తనారీతులను, ఆశాభంగాలను పట్టి చూపించేది డైరీ. డైరీ వ్రాయటం అంటే వ్యక్తులు తమ అంతరంగాన్ని తామే తమముందు పరిశీలనకు పెట్టుకోవడమన్నమాట. ఏ

దాపరికాలు, భయాలు, వంచనలు లేకుండా అంతరంగాలను విప్పిపరచే వీలుండటం వల్ల డైరీలు చాలావరకు రచయిత అసలైన వ్యక్తిత్వానికి నిలువుటద్దాలుగా ఉంటాయి.

డైరీలు - ఉత్తరాలు ఆ వ్యక్తులకు సంబంధించిన విస్తృత సమాచారాన్నందిస్తాయి. ఈ విస్తృత సమాచారం తత్కాలంలో దానంతటది అదిగా సాధించే ప్రయోజనం పెద్దగా వుండకపోవచ్చు. కానీ తరువాత తరువాత ఆ వ్యక్తులను చుట్టుకుని జరిగే పరిశోధనలకు ముడిపదార్థంగా పనిచేస్తూ మార్గదర్శక సూత్రాలను నిర్దేశించగల స్థితిలో వుంటుందనటంలో సందేహంలేదు. ఈ సందర్భంలో డైరీలను - ఉత్తరాలను చెత్తకింద తీసిపారేసిన వాళ్ళున్నప్పటికీ అలాంటి వాటి ఆధారంతోనే వర్జీనియావుల్ఫ్ వంటి రచయితలు చక్కని జీవిత చరిత్రలను రూపొందించిన విషయం గమనించవచ్చు.

ఈ క్రమంలో సామాజిక సాహిత్య రంగాలలోని మనుషుల డైరీలకు మరింత ప్రాధాన్యత ఉంది. సమకాలీన సామాజిక రాజకీయాంశాల పట్ల రచయిత ప్రతిస్పందనా స్థాయిని, చైతన్యాన్ని, రచయిత సాహిత్య దృక్పథం రూపొందుతున్న క్రమాన్ని అర్థం చేసుకొనటానికి ఈ విధంగా డైరీలు వల్ల లభించే విస్తృత సమాచారం తోడ్పడుతుంది. అసలు సాహిత్యరంగంలో డైరీలను ఉత్తరాలను సేకరించి అధ్యయనానికి వీలుగా సంపాదించి ప్రచురించటం పాశ్చాత్య భాషాసాహిత్యాలననుసరించి వచ్చిన సంప్రదాయమే. 1857 తరువాత తెలుగు సాహిత్యంలో వచ్చిన నూతన పరిణామం ఫలితమిది. ఈ క్రమంలో గురజాడ అప్పారావుగారి డైరీలు - లేఖలు, కందుకూరి వీరేశలింగం పంతులుగారి డైరీలు - లేఖలు, విశ్వనాథ సత్యనారాయణగారి డైరీలు - లేఖలు ప్రచురించబడ్డాయి. 2007లో మనసు ఫౌండేషన్ ప్రచురించిన 'రాచకొండ విశ్వనాథశాస్త్రి రచనా సాగరం' పుస్తకంలో 1935 నుండి 1941 వరకు లభించిన రావిశాస్త్రి డైరీలు చేర్చబడ్డాయి

ఆధునిక కాలంలో తెలుగుభాషా సాహిత్య రంగాలలో డైరీలను - ఉత్తరాలను సంపాదించి, ప్రచురించి అధ్యయనావకాశాలను విస్తృతం చెయ్యాలన్న దృక్పథం రోజురోజుకీ బలపడుతున్నది. ఈనాడు అటు రచయితలు - ఇటు విమర్శకులు రచయితల డైరీలను, ఉత్తరాలను బయటపెట్టటం ద్వారా ఆయా రచయితల రచనల గురించి కొత్త కొత్త విషయాలను తెలుసుకోవటం ఎట్లా వీలవుతుందో చెప్తున్నారు.

నిజానికి బుచ్చిబాబు డైరీలను 1983 లోనే బుచ్చిబాబు వాఙ్మయ జీవిత సూచికలో భాగంగా అచ్చువేయటం జరిగింది . 1978-1983 మధ్యకాలంలో చివరకు మిగిలేది నవల మీద పిహెచ్‌డి కి పరిశోధన చేస్తూ బుచ్చిబాబు సాహిత్య వ్యక్తిత్వాన్ని దృక్పథాన్ని అర్థం చేసుకొనటానికి ఆయన సమస్త సాహిత్యాన్ని సేకరిస్తూ అధ్యయనం చేస్తున్న ఆరోజుల తపనను తీర్చిన సాహిత్యంలో బుచ్చిబాబు డైరీలు, ఉత్తరాలు ప్రధానమైనవి. బుచ్చిబాబుగారి భార్య శివరాజు సుబ్బలక్ష్మి గారు విశాల హృదయంతో అవి అన్నీ చూడటానికి నాకు అవకాశం ఇచ్చారు. 1980 మేలో వారం రోజులు, జూన్‌లో వారం రోజులు, జులైలో వారం రోజులు - 1981 జులైలో మరో వారం రోజులు హైదరాబాదులో వారింట్లోనే వుండి డైరీల పని చూసుకోవటం జరిగింది. యింకా మిగిలివున్న డైరీలను నాతోపాటు వరంగల్‌కు తీసుకొచ్చుకోవటానికి సుబ్బలక్ష్మిగారంగీకరించటంతో - తెచ్చుకున్న డైరీలపని 1981 సెప్టెంబర్‌లో కొంత, 1982 జనవరిలో మరికొంత చేసుకోగలిగాను. 1982 మార్చిలో మళ్ళీ ఒకసారి హైదరాబాదు వెళ్ళి మూడు రోజులుండి డైరీల పని పూర్తిచేసుకుని వచ్చాను.

బుచ్చిబాబు వ్రాసుకున్న డైరీలు మొత్తం 18 లభించాయి. వాటిలో మొదటిది 1935 సంవత్సరపు డైరీ. ఆ తరువాత నాలుగు సంవత్సరాల డైరీలు లేవు. 1940 సంవత్సరపు డైరీ ఉంది. ఆ తరువాత ఆరు సంవత్సరాల డైరీలు లేవు. మళ్ళీ 1947-48 సంవత్సరపు డైరీలు వున్నాయి. 1949 సంవత్సరపు డైరీలేదు. 1950 డైరీ వుంది. 1951 డైరీ లేదు. 1952 డైరీ ఉన్నది. తరువాత రెండు సంవత్సరాల డైరీలు లేవు. 1955, 1956 సంవత్సరపు డైరీలున్నాయి కానీ 1957 డైరీలేదు. 1958 నుండి 1967 వరకు మొత్తం పది డైరీలు వరుసగా

ఉన్నాయి. దొరికిన మొదటి డైరీ అంతముందునుండే ఆయన డైరీలు వ్రాయటం ప్రారంభించి వుండటానికి వీలుంది. 1967లో మరణించే వరకు ఆయన డైరీ వ్రాశాడు. అయితే మధ్యలో ఆయా సంవత్సరాల డైరీలు దొరకకుండా పోయినవి 15. వీటిని గురించి శ్రీమతి సుబ్బలక్ష్మిగారు కూడా ఏమీ చెప్పలేకపోయారు. ముఖ్యంగా బుచ్చిబాబు నవలా వస్తువును గురించి ఆలోచించే సమయంలోని డైరీలు దొరకక పోవటం వలన ఆ నవల గురించి తెలియవలసిన రచయిత అంతరంగం వెలుగులోకి రాకుండా పోయింది.

దొరికినంతవరకు డైరీలలో కొన్నిరోజులు అసలేమీ వ్రాయబడలేదు. మరికొన్ని రోజులలో ఎత్తివ్రాసి చూపించదగినంత ముఖ్యవిషయాలు కనిపించవు. అలాంటివాటినన్నింటిని వదిలివేయటం జరిగింది. ఆయన దినచర్యలన్నీ కూడా యధాతధంగా ఎత్తివ్రాయలేదు. వాఙ్మయ జీవిత విశేషాలయిన రచనలు చేయటాన్ని గురించిన వివరాలను, వాటికి సంబంధించిన ఆదాయాలను, చేసిన ఉపన్యాసాలను, సమకాలీన సాహిత్యం, సినిమా మొదలైన కళారూపాలను గురించిన అభిప్రాయాలను, సమకాలీన రచయితలతో వున్న సంబంధ బాంధవ్యాలను దృష్టిలో వుంచుకుని బుచ్చిబాబు డైరీలలోని విషయాలను ఎత్తి వ్రాయటం జరిగింది. ఆ మేరకు బుచ్చిబాబు డైరీలు నా దృష్టి కోణం నుండి ,సాహిత్య సాంస్కృతిక ప్రయోజనాల కోణం నుండి కొంత సెన్సార్ అయినవనే చెప్పాలి.

బుచ్చిబాబు డైరీలు 1935 నుండి లభిస్తున్నాయి. అప్పటికి ఆయనకు 20 సంవత్సరాలు. ఇంటర్మీడియట్ చదువు పూర్తయింది. రచయితగా, చిత్రకారుడుగా, నాటక అభిమానిగా సాహిత్య అధ్యయన పరుడుగా ఆయన రూపొందుతున్న కాలం అది. ఆ కాలంలోనే ఆయన దినచర్య రచన ప్రారంభించారు.. ఇంగ్లీష్ భాషా సాహిత్యాల పట్ల ఆయనలో ప్రత్యేక అభినివేశం బలపడుతున్న కాలం కూడా అది. తరువాత ఆయన ఇంగ్లీష్ సబ్జెక్ట్‌తో బియ్యే చెయ్యటమే కాక ఇంగ్లీష్ ఎమ్మే కూడా చేసారు. అందువల్లనే కావచ్చు ఆయన డైరీలు చాలా వరకు ఇంగ్లీష్‌లోనే ఉన్నాయి. వాటిని ఎడిట్ చేస్తూ ఎత్తి రాసుకొంటున్నప్పుడు నేను ఇంగ్లీష్‌లోనే రాసుకొన్నాను. బుచ్చిబాబు చిత్రకారుడు కూడా కనుక డైరీలలో చాలా వాటికి స్వయంగా చిత్రించి వేసుకొన్న కవరు పేజీలు ఉన్నాయి.

ఈ డైరీలు బుచ్చిబాబు లేఖలే కాక ఆయనకు ఇతర సాహిత్యకారులు రాసిన లేఖలుతో సహా 'బుచ్చిబాబు వాఙ్మయ సూచిక' ను రూపొందించి నా సిద్ధాంత వ్యాసం 'చివరకు మిగిలేది:మానసిక సామాజిక స్రవంతి- నవలా విమర్శ' కు అనుబంధంగా ప్రచురించి ఇప్పటికి 32 ఏళ్ళు. 2015(జూన్ 14)-2016 బుచ్చిబాబు శత జయంతి సంవత్సరం. కొత్తతరాన్ని బుచ్చిబాబు సాహిత్య అధ్యయనం వైపు ప్రేరేపించటానికి బుచ్చిబాబు డైరీలు ప్రచురించటం అవసరమని అదెలా ఆచరణ సాధ్యం చెయ్యాలా అని ఆలోచిస్తున్న తరుణంలో 2015 జూన్ 14న అమెరికాలో వీక్షణం నెలవారీ సదస్సులో నేను పాల్గొనటం జరిగింది. కిరణ్‌ప్రభ గారి ఇంట్లో జరిగిన ఆ సదస్సులో బుచ్చిబాబు సాహిత్యం గురించి మాట్లాడే అవకాశం నాకు లభించింది. ఆ సందర్భంలో సాగిన సంభాషణ ఫలితం బుచ్చిబాబు డైరీలను కౌముదిలో సీరియల్‌గా ప్రచురించటానికి కిరణ్‌ప్రభగారు ఇష్టంగా ముందుకు రావటం. కొత్తతరం పాఠకులకు కొత్త పద్ధతిలో బుచ్చిబాబును చేరువ చెయ్యటం మంచిదే కదా అని నేను 'సరే' అన్నాను. ఇంగ్లీష్‌లో ఉన్న డైరీలను తెలుగు చేసి వేద్దామని కూడా ఆయనే అన్నారు. బుచ్చిబాబు డైరీల ప్రచురణకు సమయం సందర్భం ఇలా సమకూడాయి. ఈ నాడు ఇందుకు అవకాశం కల్పించిన కౌముది నిర్వాహకులు కిరణ్‌ప్రభ గారితో పాటు, ఆనాడు ఈ పనిలో ప్రేరణ అయిన బంగోరె (బండిగోపాలరెడ్డి )గారు ఈ పని ఇంత సమగ్రంగా చేయటానికి పూర్తి సహాయ సహకారాలు అందించిన శివరాజు సుబ్బలక్ష్మి గారు - నాకెప్పుడూ స్మరణీయులు.

- *కాత్యాయనీ విద్మహే*

(క్రిందటి సంచికనుంచి కొనసాగింపు)

# *1961*

## జనవరి

14. అస్తిత్వ వాదం మీద పుస్తకం కొన్నాను.

15. ఆంజనేయులుతో కలిసి కాలెండర్ల పని ...

20. ఆల్డస్ హాక్స్ లే వ్యాస సంపుటి కొన్నాను.రూ . 4/8

23. గొలుసు నాటకం రెండు పేజీలు రాసాను.

24. ఉదయం తొమ్మిదింటికే తయారయ్యాను. గొలుసు నాటకం రెండు పేజీలు రాసాను.

26. నాలుగు నుండి ఆరువరకు పుస్తకాల అట్టల పని.

27. సాయంత్రం నాటకం రాయటం ..

31. ఉదయం గొలుసు నాటకం 10 పేజీలు రాసాను.

## ఫిబ్రవరి

1.జీతాల రోజు 563/ లియోనల్ ఫిల్డన్ (Lionel Fielden) రాసిన ది నాచురల్ బెంట్ (The Nnatural Bent) 20/రూ . రాత్రి 11.30 వరకు పుస్తకం చదువుతూ ...

2. నాటకం 10 పేజీలు రాసాను. ఫిల్డన్ స్వీయ చరిత్ర చదువుతూ ...

3. నాటకం 5 పేజీలు రాసాను.

5. నాటకం రాస్తూ ..

6. రాత్రి 11 గంటలకు గొలుసు నాటకం పూర్తయింది.

7. ఫిల్డన్ స్వీయ చరిత్ర పూర్తి చేసాను.

16. షష్ఠి పూర్తి నాటకం రాస్తూ ..

20. నాటకం పని.

21. నాటకం పూర్తయింది.

22. షష్ఠి పూర్తి నాటకాన్ని ఆంధ్ర ప్రభ కు రిజిస్టర్ బుక్ పోస్టులో పంపాను.

26. గొలుసు నాటకం తిరిగి రాయటం.

28. గొలుసు నాటకం .

## మార్చ్

3. హోలీ సెలవు గోథె ని చదివాను. గొలుసు నాటకం పై ఒక గంట పనిచేసాను.

4. రాత్రి 11. 30 వరకు నాటకం రాస్తూ ...

5. ఉదయం 6 గంటలకు లేచాను. ఉదయం 7 నుండి 8 వరకు గొలుసు నాటకం రాస్తూ .. సాయంత్రం 5.30 వరకు నాటకం పనే ..

7. పంత్ మరణం. ప్రభుత్వం 7 రోజులు సంతాప దినాలుగా ప్రకటించింది. జండా అనవతం చేశారు. గొలుసు నాటకం పూర్తయింది.

12. వెస్ట్ లాండ్ టాకీసుకు వెళ్లి స్టోరీ ఆఫ్ రూత్ సినిమా చూసాను.

17. ఉగాది. రాయల కరుణకృత్యం నాటకం రాసాను. 11 నుండి 12 వరకు పుస్తకాల అట్టలు. బాగా రాలేదు. అలెగ్జాండర్ కోర్డా జీవితం చదువుతూ ...

19. కరుణకృత్యం నాటకంలో కొంత భాగం.

23. ఆంధ్ర అసోసియేషన్ సెక్రటరీ సుబ్బారావు మాట్లాడమని పిలిచాడు. అంగీకరించాను.

26. పుస్తకాల అట్టలు తిరిగి వేయటం ,పుస్తకాలు అమర్చటం .. భర్యతో కలిసి రెండు మైళ్ళు నడక. స్టీఫెన్ స్పెలండర్ స్వీయచరిత్ర చదివాను.

27. కరుణకృత్యం రాశాను.

## ఏప్రిల్

3. కరుణాకృత్యం రాసాను. ఆంజనేయులుకు 120 రూ మానియార్డర్ చేసాను.

11. సెలవు పెట్టాను. ఉదయమే కలర్ పెన్సిల్ స్కెచ్ వేసిన కోన ప్రాజెక్టు లోని ఒక దృశ్యాన్ని తీసుకొని పెయింటింగ్ ప్రారంభించాను. 12. 30 వరకు అదే పని. ఒక్కడినే సినిమాకు. గైన్ట్ ఆఫ్ మారథాన్ (Giant of Marathon) మంచి సినిమా. గ్రీకు క్రీడాకారిణి పాత్రను ఫ్రెంచ్ నటి పోషించింది. బాగుంది సినిమా.

13. ఉపన్యాసం కోసం అరగంట పని చేసాను.

16. 6.30 కి సుబ్బారావు తీసుకువచ్చిన టాక్సీ లో సుబ్బులుతో కలిసి ఆంధ్రా అసోసియేషన్ కి. 7.30 నుండి 8.45 వరకు నా ఉపన్యాసం. మొదటి 15 నిమిషాలు సరిగా మాట్లాడలేక పోయాను. తరువాత మెరుగైంది. వాళ్ళు సంతోషించారు. అభినందించారు. టాక్సీ లో ఇంటికి చేరేసరికి 9.30.

18. జె లక్ష్మయ్య సావనీర్ గురించి శంకర శ్రీరామారావు ఆహ్వానం. కల్చర్ &సొసైటీ , సోమర్సెట్ మామ్ నవల ది అవర్ బిఫోర్ డాన్ కొనుక్కొచ్చాను. AJR వచ్చాడు.

19. AJR తో కలిసి టాగోర్ సెలబ్రేషన్స్ ప్రోగ్రామ్ సంపుటి చూస్తూ ..

22. జవ్వాజి లక్ష్మయ్య షష్టిపూర్తి సంచికకు రచన కోరుతూ శంకర శ్రీ రామారావు ఆహ్వానం. సాయంత్రం ఓరియంట్ లాంగ్వేజ్ ,పీపుల్స్ బుక్ హౌస్ కి వెళ్లి సమాచార సేకరణ.

## మే

7. పెయింటింగ్ సామాను కొనటానికి ఆంజనేయులుతో టౌను కు ఆరు  రంగులు ,కాగితాలు ఆయిల్స్ తెచ్చాను. 5నుండి 6 గంటల మధ్య చార్ కోల్ స్కెచ్ వేసాను.

8. టాగోర్ శతజయంతి సెలవు. కోయం బ్రిడ్జ్ బొమ్మవేసాను. సాయంత్రం 6 కు స్కెచ్ పూర్తయింది.

11.నేను ,సుబ్బులు ఉదయం 9-15 కు సుసాన్ ఆసుపత్రికి వెళ్లాం.

12. ఎంపీ 525/ రూ. మనియార్డర్ చేసాడు. ఒక నవలకు,మూడు కథల సంపుటాలకు రాయల్టీగా ...

13. ఉదయం 9-30కి ఆంజనేయులుతో సుసాన్ ఆసుపత్రికి. రిపోర్టులు వచ్చాయి. రక్తంలో  షుగర్,మూత్రంలో పస్ సేల్స్ వున్నాయి. పస్ సేల్స్ కు మందులు వాడమన్నారు. షుగర్ కు ఆహార నియంత్రణ.

14. ప్రశాంతంగా ఇంట్లో -హె స్టాక్  ఆయిల్ పెయింట్ వేస్తూ ... 12-30వరకు.

21. ఆయిల్ లాండ్ స్కెప్ పెయింట్ చేస్తూ ...

27. సమాచార శాఖ డైరెక్టర్ కు గొలుసు నాటకానికి బిల్లు పంపాను.

30. సాయంత్రం పెన్సిల్ స్కెచ్ లు వేసాను. పెయింటింగ్ చరిత్ర చదివాను.

## జూన్

1. వ్యాసానికి సమాచార సేకరణ .

4. వ్యాసానికి ఇంకా సమాచారం సేకరిస్తూ ---

5. ఆఫీసు వేళలో వ్యాసం ప్రారంభించాను.

6. ఆంజనేయులును ఇండియన్ బుక్ హౌస్ కు పంపి రీడ్స్ బ్రూక్ (Reads brook) రాసిన ఎడ్యుకేషన్ త్రూ ఆర్ట్ పుస్తకం తెప్పించాను.

7. వ్యాసం పూర్తయింది.

8. మధ్యవయస్కుడి నిఘంటువు వ్యాసం ఏలూరు కు పోస్ట్ చేసాను.

11.రౌద్వన్ లోఫ్స్ 12x16 సైజ్ లాండ్ స్కేప్ ఆయిల్ పెయింట్ చేసాను. సంతృప్తికరంగా లేదు.

13. జె లక్ష్మయ్య షష్ఠిపూర్తి సంచికకు రెండు చిత్రాలు పోస్ట్ చేసాను.

15. రాత్రి డ్యూటీ చేసాను. హార్మోనియం వాయిస్తూ కాసేపు గడిపాను. గొప్ప శాస్త్రవేత్త డాక్టర్ కెఎస్ కృష్ణన్ చనిపోయాడు. 62 ఏళ్ళు.

17. ఖాసా సుబ్బారావు మద్రాసులో చనిపోయాడు.67 ఏళ్ల వయసు.

18. పాత పెయింటింగ్స్ కు ఆయిల్ స్కెచ్ వేస్తూ---

19. దక్షిణ భాషా పుస్తక సంస్థ కథల సంకలనం పంపింది. పది కథలలో నాది ఒకటి. జానకిరామ్ నుండి హృదయాన్ని తాకే ఉత్తరం.

20. ముస్లిముల పండుగ సెలవు. రోజంతా ఆయిల్ పెయింట్స్ వేస్తూ ---

25. తెలుగు తిథుల ప్రకారం పుట్టిన రోజు. తలస్నానం. ఇంట్లో పాయసం. వస్తామన్న పారక్ అతని భార్య రాలేదు.

26. పారక్ పుట్టినరోజు కానుకగా నాకు బుష్షర్ట్ బట్ట జాకెట్ గుడ్డతో కలిపి ఇచ్చాడు. కృతజ్ఞతగా ఇంటికి తీసుకువెళ్లాను.

27. గుంటూరు లో జ్వాల పత్రిక కోసం కాలము –నవల వ్యాసం రాశాను.

28. వ్యాసం రాస్తూ ..

29 వ్యాసం గుంటూరుకు పంపించాను.

30. చేతిలో ఒక్క పైసా లేదు. సాయంత్రం బ్రిటిష్ కౌన్సిల్ కి వెళ్ళాను.

## జులై

1. జీతాల రోజు.సిగిరెట్లు వగైరా కొన్నాను. రెండు పుస్తకాలు 1. విన్స్ లా హోమర్ (Winslow Homer) 2.ఐవాన్స్కో (Ionesco) ⅞

2. ఆయిల్ పెయింటింగ్ చేస్తూ ---

5. యువ నుండి ఉత్తరం రచన ఏదైనా పంపమని ---

7. బ్రిటిష్ కౌన్సిల్ కి ఫ్రాస్టర్ రాసిన త్రీ చీర్స్ ఫర్ డెమోక్రసి,బెట్ సన్ రాసిన వర్డ్స్ వర్త్ రి ఇంటర్ ప్రిటేషన్ తెచ్చుకొన్నాను.వర్డ్స్ వర్త్ రి ఇంటర్ ప్రిటేషన్ చాలా మంచి పుస్తకం. రాత్రి 12 వరకు నన్ను మెలుకువగా ఉండేట్లు చేసింది.

8.ఎరోల్ ఫిల్న్ (Errol Flynn) స్వీయ చరిత్ర మై విక్కెడ్ లైఫ్ తెచ్చాను. సాయంత్రం 6 వరకు ఒక లాండ్ స్కేప్ ఔటలైన్ స్కెచ్ గీస్తూ .. 8-50 కి సుబ్బులుతో ,సుత్తితో బెన్ హర్ సినిమాకి. టిక్కెట్లు ముందుగానే బుక్ చేసాను. మంచి సినిమా.

9. ఆయిల్స్ తో లాండ్ స్కేప్ వేసాను.

20. ఆంధ్రప్రదేశ్ పత్రిక వచ్చింది. గొలుసు నాటకం మూడవ భాగం అచ్చయింది.

21. వర్డ్స్ వర్త్ ను చదివాను. జ్యోతి కథ 4 పేజీలు రాసాను.

26. ఇంటిదగ్గరే –పుస్తకాల కవర్లు ––

27. 120/రూ జివి చలపతిరావు నుండి వచ్చింది. బియ్యానికి ఇవ్వవలసిన బాకీ –

28. మోడరన్ క్రిటికల్ ఎస్సేస్ చదివాను.

29. లైఫ్ ఆఫ్  చార్లీచాప్లిన్ –పుస్తకం తెచ్చాను.

## ఆగస్టు

1. సవరింపబడిన కొత్త స్కెల్ జీతాలు. 2–7–61 నుండి బేసిక్ శాలరీ 680/రూ . 25 రూ వరదబాధితులకు (క్యాష్) రెండు పేజీలు కథ రాసాను.

4. కాలినడకన సాయంత్రం 7 గంటలకు బ్రిటిష్ కౌన్సిల్ కి వెళ్ళాను. ఆర్ట్స్ ఆఫ్ మాన్ తీసుకొని 8.30 కి ఇంటికి

5. అమ్మ తద్దినం సెలవు పెట్టాను. 10. 30 కి ఇద్దరు మరాఠీ బ్రాహ్మలు వచ్చారు. విధానంలో కొంత మార్పు.మన్నేయాస్ కు వెళ్లి సామ్యూల్ బట్లర్ రచన నోసివొర్క్ 3/రూ, లెటర్ రైటింగ్  7/50 ,బిలీవ్ ఆర్ నాట్ 10/రూ కొన్నాను. 9 గంటలకు ఇంటికి.

9. ASD తో మీటింగ్ కావ్యజ్ఞానం పై మాట్లాడాను. చార్లీ జీవితం చదివాను.

10. కొత్త కథ ప్రారంభించాను.

12 మన్నేయాస్ లో  పెలికాన్ జర్మన్ క్రిటిసిజం ,పోస్ట్ ఫ్రాయిడన్ సైకాలజీ కొన్నాను. రెండూ మంచి పుస్తకాలు.

13. ఆయిల్ పెయింటింగ్ ప్రారంభించాను. నంద్యాల వాటర్ కలర్ చిత్రాన్ని వాంగోష్ స్టైల్ లో తిరిగి గీసాను.

17. జ్యోతి కథ పూర్తి చేసి యువకు పంపాను.

24. విద్యార్థి అడిగిన నిజం తన్నేసిన నిజం కథ పూర్తయింది.

## సెప్టెంబర్

4. హైద్రాబాద్ నుండి యూనిలిట్ ఇంగ్లీష్ జర్నల్ వచ్చింది. నా వ్యాసం ఉంది అందులో .

10. ఇప్పనపాడు పొలాల ఆయిల్ స్కెచ్ కొత్త డ్రాయింగ్ పేపర్ పై వేసాను.

17. పర్వత దృశ్యాల ఆయిల్ స్కెచ్.

21. ఇంగ్లీష్ కథ 3 పేజీలు.

## అక్టోబర్

11. సాయంత్రం 6 గంటలకు 'ది నన్స్ స్టోరీ' చూడటానికి ఎంపైర్ కు వెళ్ళాను. ఆండ్రే హేవ్ ఫెన్ ప్రసిద్ధ నవల పై  ఆధారపడి తీసిన సినిమా. ప్రారంభం బాగుంది. ముగింపు మాత్రం సంతృప్తికరంగా లేదు.

14. రెండవ శనివారం. ఆయిల్ పెయింట్ చేస్తూ ...

15. కథను ఇంగ్లీష్ లోకి అనువాదం చేయటం.

21. సాయంత్రం మన్నెయాస్ కు వెళ్లి కుష్వన్త్ సింగ్ రాసిన ట్రైన్ తో పాకిస్తాన్ కొనుక్కొచ్చాను.

22. యునైటెడ్ ఏషియా కు కథ పూర్తి చేసాను. వృత్తి పర సమస్యల మీద రచయితల కాన్ఫరెన్స్ కు నోట్స్ రాసుకొంటూ ..

నవంబర్

7. ఇప్పన పాడు లో భూముల ఆయిల్ స్కెచ్. హంటింగ్ పై పుస్తకం చదివాను.

9. పంటపొలాలకు వెళ్లి రెండు క్విక్ పేస్టెడ్ స్కెచ్ లు గీసుకొని వచ్చి ,మధ్యాహ్నం ఒక దానికి మెరుగులు దిద్దాను.

11. రెండు ఆయిల్ స్కెచ్ లు మెరుగు చేసాను. ఒకటి పూర్తిగా విజయవంతమైంది. లింగయ్య లింగయ్య నుండి ఉత్తరం- 100 /రూ మానియార్డర్ . సాయంత్రం పెయింటింగ్.

12. ఆంజనేయులతో ,పాప కొడుకుతో పొరుగింటికి వెళ్లి పొలాల పెద్ద స్కెచ్ వేసాను. చక్కగా వచ్చింది.

14. మద్రాస్ ప్రయాణానికి సర్దుకొనటం --- సాయంత్రం 7కు మద్రాస్ చేరాను.

16. 8గంటలకు పూనా -బాంబే చేరేసరికి 11గంటలు

18. ఉదయం సెషన్ 8 గంటలకు బ్రాడ్ కాస్ట్ అండ్ రైటర్ మీద దృష్టి

21 ఉదయం 6 గంటలకు మద్రాస్

24. రామేశ్వరానికి టిక్కెట్స్

25. మంటపం చేరాను. ధనుష్కోటికి టిక్కెట్లు మార్చాను. రైలుపై సముద్రం దాటి పాంబన్ కు-
సాయంత్రం 3-30కి ధనుష్కోటి . సామాన్లు స్టేషన్లో పెట్టి సముద్రపు ఒడ్డుకి 5 గంటలకు. స్నానం,పూజ -స్టేషన్కు 6-30కి . 7-15 రైల్లో ప్రయాణమై రామేశ్వరం చేరేసరికి రాత్రి 9-30.

26. జట్కాలో రామేశ్వరం గుడికి.స్నానం,పూజ.సముద్రస్నానానికి మంచి తీరం ఉంది.గుడికి. 22బావుల నీళ్లు బక్కెట్లతో తీసుకొని స్నానం చేసి పిండప్రదానం. 11 గంటలకు పూర్తయింది. 11-30కి స్టేషన్ కు . సాయంత్రం 8-30 కి మధురై చేరాను. మిడ్ లాండ్ హోటల్ లో బస. గదికి 6/రూ .

27. ఉదయం 5 గంటలకు లేచాను.నాలుగు మైళ్ళ దూరంలో ఉన్న గుడిని చూచి బస్సులో తెప్పాకులం - నాయకరాజుల భవనానికి -మీనాక్షి గుడికి - బస్సులో నాగర్ కోయిల్ కు సాయంత్రం 7-15 కు. మరొక బస్సును పట్టుకొని 9గంటలకు కన్యాకుమారి చేరాను. గదికి 4/రూ.

28. ఉదయం 5గంటలకు లేచాను.బీచ్ కు నడచి వెళ్ళాను. సూర్యోదయం కనబడలేదు. గుడికి. పూజ. గాంధీ స్మారక మందిరం చూశాను. మధ్యాహ్నం 2-30కి రైలులో ప్రయాణం. త్రివేండ్రం చేరాను.

29. ఉదయం లేచాను. స్టేషన్ కు 7గంటలకు. అద్భుతమైన దృశ్యాలు. లాండ్ స్కెప్స్ శ్రీవిల్లిపుత్తూరు గుడి చూసాను. తంజావూరు మీదుగా ప్రయాణం. మలబార్ కోస్ట్ సౌందర్యం చూశాను. థ్రిల్లింగ్ సీనరీ.

30. మద్రాస్

## డిసెంబర్

1. 6-30 కి తిరుపతి చేరాను. 8-30 కి కొండ మీదకు

2. ఉదయం 4 గంటలకు లేచాను. ఆలస్యం కావటం వల్ల సుప్రభాత దర్శనం కాలేదు. 8-30కి గుడికి -టిక్కెట్లు -దర్శనం -సహస్రనామ పూజ 9-30కి 10-30 కి బయటకు

3. తొందరగా లేచాను. 7-30 కి గుడికి దిగువ తిరుపతిలో పి. లక్ష్మీకాంతం గారి ఇంటికి 3 గంటలకు. -నాలుగు గంటలకు రిక్షాలో గుడికి.

4. మద్రాస్ కు మధ్యాహ్నం 1-30కి

5. ద్వారపూడి 11-30.

9. హైద్రాబాద్ కు ఉదయం 11గంటలకు.

10. 7-00 గంటలకు రైలులో ..

11. పూనాకు ఉదయం 8-30కి

12. సెలవు పెట్టాను. కాఫీ పౌడర్ రస్సెల్ రచన ఫ్యాక్ట్ అండ్ ఫిక్షన్ తెచ్చాను.

13. విశ్రాంతి కోసం సెలవు.

14. ఆఫీసు పనిలో పడ్డాను.

19. గోవా స్వతంత్రమైంది.

21. జాన్ స్ట్రలే రచన 'ది గ్రేట్ అవేకనింగ్' చదివాను.

23. ది గ్రేట్ అవేకనింగ్ చదువుతూ ...

28. ఉడ్ హౌస్ చదివాను.

*( కొనసాగింపు వచ్చేనెలలో)*

Post your comments